మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

ఘనంగా పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి నివాళులర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

కేజీబీవీ విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్

జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్ : పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని షాద్‌నగర్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నెహ్రూ చిత్ర పటానికి, లక్ష్మీనరసింహకాలనీలోని విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయులను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, నాయకులు చెన్నయ్య, బస్వం, రఘు, ఇబ్రహీం, మురళీమోహన్, యాదగిరి, శ్రీనివాస్, సత్తయ్య, ఆర్ఎన్ రాజు, మధుసూదన్ పాల్గొన్నారు.

సరస్వతీ శిశు మందిరంలో..

షాద్‌నగర్ పట్టణంలోని సరస్వతీ శిశుమందిరంలో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ వీరేశ్ తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తూరు: మున్సిపాలిటీలోని కుమ్మరిగూడ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్ సహకారంతో అందజేసిన 80 బ్యాగులను ఎమ్మెల్యే విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు.

దేవునిఎర్రవల్లిలో..

చేవెళ్ల రూరల్ : మండల పరిధి దేవునిఎర్రవల్లి గ్రామ రెవెన్యూలోని వివేకానంద ఇంటర్నేషనల్ పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల పీపీ–II తరగతి ఉపాధ్యాయురాలు అపర్ణారెడ్డి విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.

టీచర్లుగా మారిన విద్యార్థులు

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తారామతిపేట, తట్టిఅన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోపాటు పలు బడుల్లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. నిత్యం బెంచీల్లో కూర్చుని పాఠాలు వినే బాలబాలికలే టీచర్లుగా కనిపించి సందడి చేశారు. తట్టిఅన్నారంలోని బడిలో ప్రతిభచాటిన విద్యార్థులకు స్థానిక కౌన్సిలర్ దేవిడి గీతా వేణుగోపాల్‌రెడ్డి జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్యక్రమాల్లో పాఠశాల హెచ్ఎం కొండల్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, తారామతిపేటలో జీహెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుమలత పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో..

కడ్తాల్ : మండల కేంద్రంతోపాటు పరిధిలోని గ్రామాల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవానికి మాజీ జడ్పీటీసీ మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తరుపున విద్యార్థినులకు 220 స్టీల్ ప్లేట్లను ఆయన స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ కడ్తాల్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యా నాయక్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహా, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లక్ష్మణాచారి, మాజీ ఉప సర్పంచ్ పాండూనాయక్, నాయకులు రామచంద్రయ్య, వెంకటేశ్, శ్రీకాంత్, శ్రీను, రాజు, జగన్, ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆమనగల్లు : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌వో పద్మజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్‌లో..

తుర్కయాంజాల్ : మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ వేంకటేశ్వరనగర్ కాలనీలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నోముల కృష్ణగౌడ్ భారత మొదటి ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్ : మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్స్‌డే సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల ఆటలు, డ్యాన్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహేశ్‌యాదవ్, ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్, నవంబర్14: నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థుల చేతిలోనే రాష్ట్ర, దేశ భవిష్యత్ ముడిపడి ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 10వ జోన్ క్రీడాపోటీలు ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాలికలు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గురుకుల కార్యదర్శి సంతోషి, డీపీవో ధనలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యుల్లత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

చేవెళ్లటౌన్, నవంబర్ 14: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అయ్యగారి కృష్ణమాచారి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ల్యాబ్‌ల అభివృద్ధికి రూ.75వేలు, ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రూ.50వేల చెక్కులను పంపిణీ చేసి, సన్మానించారు. కార్యక్రమంలో చేవెళ్ల ప్రభుత్వ ప్రిన్సిపాల్ వెంకటరామారావు, చేవెళ్ల ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ సంధ్యారెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనమాల, రేణుకాచారి, ట్రస్టు ప్రధాన కార్యదర్శి గోపాలచారి, శేషాద్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి సంఘాలు దోహదం

తుర్కయాంజాల్, నవంబర్ 14 : సహకార సంఘాల బలోపేతానికి సహకార వారోత్సవాలు దోహదపడుతాయని టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. గురువారం 71వ సహకార వారోత్సవాలను తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ముఖ్యఅతిథిగా హాజరై సంఘం జెండాను ఎగరవేసి సహకార వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తోడ్పాటునందించడానికి ఏర్పాటు చేసిన సహకార సంఘాలు అభివృద్ధి సాధిస్తే రైతులు ఆర్థికంగా ముందుకు వెళ్లడానికి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు వారోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్లు సంజీవరెడ్డి, సంఘం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌పై దాడి హేయమైన చర్య

కడ్తాల్, నవంబర్ 14: వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తహసీల్దార్ ముంతాజ్ డిమాండ్ చేశారు. కలెక్టర్‌పై దాడిని నిరసిస్తూ గురువారం భోజన విరామ సమయంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కలెక్టర్‌పై దాడి హేయమైన చర్య అని తెలిపారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ఆదిత్య, ఆర్ఐలు వాహిద్, రాజురెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్లు హారిక, రాధిక, రికార్డు అసిస్టెంట్ రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

చేవెళ్ల రూరల్, నవంబర్ 14 : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు అవగాహన కల్పించారు. గురువారం చేవెళ్ల, శంకర్‌పల్లి, మోకిల పోలీస్‌స్టేషన్ల ఆధ్వర్యంలో శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాలపై పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం, శంకర్‌పల్లి, మోకిలా సీఐలు శ్రీనివాస్‌గౌడ్, వీరబాబు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

లావణ్య (ఫైల్)

చేవెళ్ల రూరల్, నవంబర్ 14 : మహిళ అదృశ్యమైన ఘటన శంకర్‌పల్లి మండలం మోకిలా పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వీరబాబు కథనం ప్రకారం.. శంకర్‌పల్లి మండల పరిధి జన్వాడ గ్రామానికి చెందిన బ్యాగరి శంకరయ్య కూతురు బ్యాగరి లావణ్య (35) ఈ నెల 12వ తేదీన ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, చుట్టుపక్కల వారి వద్ద వెతికినా ప్రయోజనం లేకపోవడంతో లావణ్య తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో జరిగిన నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, చిన్నారులు

పెద్ద అంబర్‌పేట : తారామతిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

ఆమనగల్లు కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకయ్యగౌడ్

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చేవెళ్లరూరల్ : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యగౌడ్ అన్నారు. గురువారం శంకర్‌పల్లి మండల పరిధి మోకిలాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఏడీఏ సురేశ్, ఏవో, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

మామిడి రైతులతో చర్చిస్తున్న గడ్డిఅన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 14 : గడ్డిఅన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్‌లో మామిడి రైతుల సమస్యలు పరిష్కరిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మామిడి రైతులతో గురువారం తన కార్యాలయంలో చర్చించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మామిడి సీజన్‌లో మామిడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని కనీస వసతులు కల్పిస్తామన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి మామిడి రైతులు బాటసింగారం మార్కెట్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించినట్లు తెలిపారు. వారి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామినిచ్చారు. దీంతో రైతులు చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ అధికారులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, సూపర్‌వైజర్ మురళీ, సిబ్బంది పాల్గొన్నారు.

స్థానికులకే దుకాణాలను కేటాయించాలి

తహసీల్దార్ ముంతాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, యువకులు

కడ్తాల్, నవంబర్ 14: మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో నిర్మించిన దుకాణాలను స్థానికులకే కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ అన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం మండల కేంద్రంలో తహసీల్దార్ ముంతాజ్, పాలశీతలీకరణ కేంద్రం సూపర్‌వైజర్ రాములును స్థానిక యువకులతో కలిసి ఆయన వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ.46 లక్షల వ్యయంతో 10 షట్టర్లను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఇటీవల దుకాణాలను అద్దెకు ఇవ్వడానికి టీజీడీడీసీఎఫ్ ఆధ్వర్యంలో ప్రకటన వెలువడిందని పేర్కొన్నారు. షట్టర్ పొందాలనుకునే వారికి దరఖాస్తు ఫారం రూ.1,500, డీడీ రూ.20 వేలు, నెలసరి అద్దె జీఎస్టీతో కలుపుకొని కనిష్టంగా రూ.11,800 నిర్ణయించడాన్ని అధికారులు పునఃసమీక్షించాలని కోరారు. అదే విధంగా ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వారం దరూ దరఖాస్తులు ఎక్కువగా వేసే అవకాశం ఉన్నదన్నారు. దీంతో ఎన్నో ఏండ్లుగా పుట్‌పాత్‌పై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారస్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దుకాణాలను లక్కీ డిప్ ద్వారా స్థానికులు, నిరుద్యోగ యువకులకు కేటాయించేలా అధికారులు విధానాలు రూపొందించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ప్రేమ్‌రాజ్, వెంకటేశ్, పురుషోత్తం, యాదగిరి, నాగరాజు, గణేశ్, మహేశ్, సాయిలు, మురళి, కుమార్ ఉన్నారు.

సర్వేతో బడుగుబలహీన వర్గాలకు మేలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



యాచారం: సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

కొత్తూరు, నవంబర్ 14: సర్వేతో బడుగు బలహీన వర్గాలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడలో ఎన్యుమరేటర్లు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజల నుంచి గురువారం సర్వే వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా ఉన్న అసమానతలను తొలగించడానికి ఈ సర్వే ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ బాలాజీ, నాయకులు సుదర్శన్‌గౌడ్, కుమ్మరిగూడెం మహేశ్‌గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

ప్రొద్దటూరు, ఎల్వర్తిలో సర్వే పరిశీలన

చేవెళ్లరూరల్ : శంకర్‌పల్లి మండల పరిధిలో ప్రొద్దటూరు, ఎల్వర్తి గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను గురువారం శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యగౌడ్, శంకర్‌పల్లి మండల ప్రత్యేక అధికారి, ఏడీఏ సురేశ్ పరిశీలించారు. సర్వేలో తప్పులు లేకుండా చూడాలని, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. అధికారుల వెంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

ఆమనగల్లు : మండల పరిధిలోని సామాయపల్లి, శంకర్‌కొండ తండాల్లో జరుగుతున్న సర్వేను ఎంపీడీవో కుసుమ మాధురి పరిశీలించి ఎన్యుమనేటర్లకు తగిన సలహాలు, సూచనలు అందజేశారు.

సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

యాచారం : మండలంలోని మంఛన్‌గౌరెల్లి, కేసితండా గ్రామాల్లో ఎంపీడీవో నరేందర్‌రెడ్డి గురువారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. సర్వే కొనసాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వేకు ఎలాంటి అవకతవకలు లేకుండా పక్కాగా చేపట్టాలని ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు సూచించారు.

పకడ్బందీగా సర్వేను చేపట్టాలి

కడ్తాల్ : సమగ్ర కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా చేపట్టాలని ఎంపీవో విజయ్‌కుమార్‌పాల్ సూచించారు. మద్దెలకుంట తండాలో ఎన్యుమలేటర్లు చేపట్టిన సర్వేను ఎంపీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలన్నింటిని నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మైసమ్మ జాతర

ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వాహకులు

కడ్తాల్, నవంబర్ 14: మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ ఆలయ జాతర శుక్రవారం నుంచి ప్రారంభంకానున్నది. ప్రతి సంవత్సరంలాగే కార్తిక మాసంలో జరిగే ఈ ఉత్సవాలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అలాగే మైసమ్మ ఆలయ సమీపంలోని శివాలయ, రామాలయాల వద్ద ఉత్సవాలకు సిద్ధం చేశారు.

కార్యక్రమాల వివరాలు..

16న అమ్మ వారికి విశేష పూజలు. రాత్రికి పుష్పరథోత్సవం (చిన్న తేరు), 17న విశేష పూజలు, రాత్రికి రథోత్సవం (పెద్ద తేరు), 18న శతచండీ హోమం ప్రారంభం, విశేష పూజలు, అమ్మవారికి బోనాలు, బండ్లు తిప్పుట, 19న విశేష శతచండీ హోమం, పూజలు, కార్తీక దీపోత్సవం, 20న శతచండీ హోమం, పూర్ణాహుతి, అమ్మ వారికి వివిధ కూరగాయలతో అలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు, అర్చకులు వివరించారు.

ఆటోల్లో పరిమితి మించకూడదు

చేవెళ్లటౌన్, నవంబర్ 14: ఆటో డ్రైవర్లు ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి ఆర్ఐ గణేశ్ తెలిపారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లు, వాహనాదారులకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు కచ్చితంగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు

పశువులకు టీకాలు వేయించాలి

షాబాద్, నవంబర్ 14: పశువుల ఆరోగ్యంపై రైతులు జాగ్రత్తలు పాటించాలని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని సోలీపేట్ గ్రామంలో పశువైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మొత్తం 60 పశువులకు వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం దూడలు, గేదెలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్ర విద్యాసాగర్, వైద్యసిబ్బంది శ్రీనివాస్, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

సకాలంలో వైద్యచికిత్సలు అందించాలి

ఇబ్రహీంపట్నంరూరల్ : మూగజీవాలకు సకాలంలో వైద్యసేవలు అందించాలని పశు సంవర్ధకశాఖ అధికారి వసంతకుమారి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని మలిశెట్టిగూడ గ్రామంలో మూగజీవాలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పశువులకు రైతులు సకాలంలో వైద్యసేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సౌమ్య, సర్వర్, గోపాల మిత్రులు జగన్, జంగయ్య పాల్గొన్నారు.

కొత్తూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, నవంబర్ 14: కొత్తూరును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. హెచ్ఆర్‌డీసీఎల్ నిధుల నుంచి రూ.18కోట్లతో రూ.1.5కి.మీ. నిర్మిస్తున్న కొత్తూరు వై జంక్షన్ నుంచి వినాయక స్టీల్ పరిశ్రమ వరకు బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే కొత్తూరు రైల్వే క్రాసింగ్ నుంచి కుమ్మరిగూడ జంక్షన్ వరకు రూ. 32కోట్లతో 2.6 కిటలో మీటర్లు నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తూరు మండలంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.

చెక్కుల పంపిణీ

అనారోగ్యానికి గురై చికిత్స పొందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గురువారం కొత్తూరు ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు. ఉమ్మడి మండలానికి సంబంధించిన 34 మందికి రూ.13,08,500 చెక్కులను అందజేశారు.

కల్యాణలక్ష్మి చెక్కులు..

కొత్తూరు ఎంపీడీవో కార్యాయలంలో జరిగిన ఓ కార్యక్రమంలో 29 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, వైస్ చైర్మన్ డోలి రవీందర్, ఎంపీడీవో అరుంధతి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్‌యాదవ్, కౌన్సిలర్లు సోమ్లానాయక్, మాధవి, నాయకులు దేవేందర్, గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 14 : ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో ఆర్టీసీ పరంగ